# రేవంత్ రెడ్డి నాయకత్వంలో

# తెలంగాణ రైజింగ్

- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు 5
- 2047 విజన్‌తో ప్రజా ప్రభుత్వం ముందుకు
- ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**కొత్తగూడెం జూన్ 2 నవభూమి ప్రతినిధి:** రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలను సోమవారం జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఐ డి ఓ సి కార్యాలయం హాలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసుల గౌరవ వందరాన్ని స్వీకరించారు. కొత్తగూడెం ప్రగతి మైదానంలో రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కొత్తగూడెం శాసనసభ్యులు సాంబశివరావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ముందుగా అమరవీరుల స్తూపం వద్ద అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం మంత్రి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం మంత్రి జిల్లా ప్రజలను ఉద్దేశించి, జిల్లాలో మరియు రాష్ట్రంలో చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలపై తన సందేశాన్ని వినిపించారు. ఈ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించేలా ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. అనంతరం రవాణా శాఖ, తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ, పశుసంవర్ధక శాఖ, అగ్నిమాపక శాఖ మరియు వైద్యశాఖ లు చేపడుతున్న పలు కార్యక్రమాలపై ఏర్పాటు చేసిన శకటాలు ప్రదర్శించారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. నాణ్యమైన విత్తనం - రైతన్నకు నేస్తం, విత్తు కొద్దీ పంట అనే నినాదంతో రైతులకు విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని మంత్రి మొదలుపెట్టారు. ఈ సందర్భంగా పలువురు రైతులకు వివిధ రకాల విత్తనాలను అందజేశారు. సమరయోధుల ను మంత్రి సన్మానించారు. వివిధ శాఖల వారు చేపడుతున్న కార్యక్రమాలపై ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ను కలెక్టర్ మరియు ఎస్పీ పరిశీలించారు. రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను వైభవంగా జరుపుకుంటున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజలకు మంత్రి తుమ్మల శుభాభినందనలు తెలిపారు. స్వరాష్ట్ర సాధన పోరాటంలో అసువులు బాసిన అమర వీరులందరికీ ఘనంగా నివాళులు అర్పిస్తున్నానన్నారు. ఎందరెందరో అమర వీరుల త్యాగాల పునాదుల మీద ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం ఈ రోజు అన్ని రంగాల్లో దశదిశలా వెలుగులు విరజిమ్ముతుందణీ వివరించారు. తెలంగాణ రాష్ట్రాన్ని భారత దేశంలోనూ, ప్రపంచ స్థాయిలో అగ్రస్థానంలో నిలిపేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రైజింగ్ -2047 విజన్ తో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోంది. తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి ఆర్థిక, సామాజిక, పరిపాలన రంగాల్లో ఆదర్శవంతమైన లక్ష్యాలతో తెలంగాణ రైజింగ్ -2047 విజన్ డాక్యుమెంట్ ను రూపొందించినట్టు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఇటీవల జరిగిన నీతి అయోగ్ సమావేశంలో వెల్లడించారని పేర్కొన్నారు.తెలంగాణ రైజింగ్-2047 కీలకాంశాలు తెలంగాణ రైజింగ్-2047 విజన్ లో నాలుగు కీలక అంశాలు ఉన్నాయి. పేదల సంక్షేమం, సమగ్ర పాలసీల రూపకల్పన, ప్రపంచస్థాయి ఇన్ఫ్రా డెవలప్మెంట్, పారదర్శక సుపరిపాలన లక్ష్యాలకు ప్రాధాన్యమిస్తారు. ఈ లక్ష్యాల సాధనకు ప్రభుత్వం ఇప్పటికే పలు చర్యలు చేపట్టింది. తెలంగాణ సమగ్రాభివృద్ధికి ఇప్పటికే వెల్ఫేర్ అండ్ సోషల్ జస్టిస్ పాలసీ, గ్రీన్ ఎనర్జిపాలసీ, ఇన్ఫ్రా అండ్ ఇండస్ట్రియల్ పాలసీ, టూరిజం పాలసీలను ప్రభుత్వం సిద్ధం చేసింది. ఈ విజన్ డాక్యుమెంట్ భవిష్యత్ తెలంగాణకు ఒక భగవద్గీత. ఇది తెలంగాణ రూపురేఖలనే మార్చేస్తుంది. కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టింది, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 500 రూపాయలకే వంటగ్యాస్ సరఫరా, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా, ఇందిరమ్మ ఇళ్ళు వంటి పథకాలతో పాటు, సంపన్నులతో సమానంగా తెలంగాణ మహిళలతో విద్యుత్ ప్లాంట్లు కూడా ఏర్పాటు చేయించాలని ప్రభుత్వం నిర్ణయించింది. మహిళలు పెట్రోలు బంకుల నిర్వహణ, మహిళా శక్తి క్యాంటీన్ల నిర్వహణ చేపట్టారు. శిల్పారామంలో 100 ఇందిరా మహిళా శక్తి స్టాళ్ళను ప్రభుత్వం ప్రారంభించింది. మహిళా సంఘాల ద్వారా 600 బస్సులు కొనుగోలు చేయించి, ఆర్టీసీకి అద్దెకు ఇవ్వాలని నిర్ణయించాం. ఇందులో 150 బస్సులు ఇప్పటికే అందజేయటం జరిగింది. రైతులకు రుణవిముక్తి దేశ వ్యవసాయ చరిత్రలో నిలిచిపోయేలా అధికారంలోకి వచ్చిన కేవలం ఎనిమిది నెలల కాలంలో 25 లక్షల 35 వేల 964 మంది రైతులను రుణ విముక్తులను చేయడం జరిగింది. 20,617 కోట్ల రూపాయల రుణమాఫీ చేశాం.






నవభూమి

తెలంగాణ

అనుబంధం

3 జూన్,2025 మంగళవారం పేజీలు:5

www.epaper.navabhoomi.in


# సింగరేణి ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





4

**కొత్తగూడెం జూన్ 2 నవభూమి ప్రతినిధి:** సింగరేణి ఆధ్వర్యం లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ప్రకాశం స్టేడియం లో సోమవారం ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి సింగరేణి ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్, ముఖ్య అతిధిగా విచ్చేశారు. ఎస్ అండ్ పిసి సిబ్బంది, స్కౌట్స్ కలర్ పార్టీ ముఖ్య అతిథిని వేదిక వద్దకు తీసుకొని రాగా, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాన్ని మరియు తెలంగాణా గీతాన్ని ఆలపించారు. అంతకు ముందు సింగరేణి ప్రధాన కార్యాలయము నందు డైరక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ గారు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి , తెలంగాణ తల్లి విగ్రహానికి చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం ప్రకాశం స్టేడియం నుండి కొత్తగూడెం బస్ స్టాండ్ సెంటర్ వద్ధ గల తెలంగాణ అమరవీరుల స్తూపం వరకు తెలంగాణ రన్ నిర్వహించి సింగరేణి ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం లో అమరులైన తెలంగాణ వీరులకు ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా సింగరేణి సీఎండి ఎన్.బలరామ్ అందరికీ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు - 2025 సందర్భంగా సింగరేణి సంస్థ తరపున యొక్క శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం ఆరు దశాబ్దాల పాటు కొనసాగిన అలుపు లేని పోరాటంలో, తమ సర్వస్వం ధారపోసి, ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు మనందరి తరపున ఘన నివాళులు అర్పిస్తున్నానన్నారు. మన సింగరేణి కార్మికులు కూడా రాష్ట్ర సాధన ఉద్యమంలో పాల్గొని, తమ వంతు బాధ్యత నిర్వహించారని గుర్తు చేశారు. 29వ రాష్ట్రంగా ఏర్పడిన మన తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతూ అనేక రాష్ట్రాల కన్నా ముందు నిలబడుతోందని,తెలంగాణ కొంగు బంగారమైన మన సింగరేణిని కూడా జాతీయస్థాయిలోనే కాక అంతర్జాతీయ స్థాయి కంపెనీగా నిలపడం కోసం రాష్ట్ర ప్రభుత్వ దిశానిర్దేశంలో అనేక కొత్త ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తోందాన్నారు.

సింగరేణి సంస్థ ఆరు జిల్లాల్లో 12 ఏరియాల్లో, 39 గనుల్లో 41 వేల మంది కార్మికులతో ఏడాదికి సుమారు 700 లక్షల టన్నుల బొగ్గును ఉత్పత్తి చేసి రాష్ట్రంలో ఉన్న అన్ని థర్మల్ విద్యుత్ కేంద్రాలకి సరిపడ బొగ్గును అందిస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం వారు నిరంతరాయంగా విద్యుత్తును అందించటంలో మన సింగరేణి పాత్ర ఎంతో ఉందన్నారు. మన రాష్ట్రానికే కాదు పక్కనే ఉన్న ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, మహారాష్ట్ర , కర్ణాటక రాష్ట్రాల్లో ఉన్న దాదాపు 20 పెద్ద



## ఇనుగుర్తి ప్రాథమిక పాఠశాలలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**మహబూబాబాద్ టౌన్ జూన్ 03, -నవభూమి:** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఇనుగుర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి. వీరన్న ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన యం ఈ ఓ రూపారాణి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎందరో పోరాటాలు చేసి, ఎంతోమంది ప్రాణాలు అర్పించారని గుర్తుచేశారు. ఆ త్యాగాలకు నిజమైన గౌరవం ఇవ్వాలంటే రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా నడిపించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రధానోపాధ్యాయుడు వీరన్న మాట్లాడుతూ, తెలంగాణ ఏర్పాటుతో అణగారిన వర్గాలకు న్యాయం జరగుతుందని ఆశించామని, అయితే పాలకుల నిర్లక్ష్య ధోరణి వల్ల విద్య, వైద్యం, పారిశ్రామికం, వ్యవసాయం రంగాల్లో ఆశించిన అభివృద్ధి కనపడడం లేదని అభిప్రాయపడ్డారు. రాబోయే రోజుల్లో రాష్ట్రం అన్ని రంగాల్లో పురోగమించి ఆదర్శ రాష్ట్రంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం. వేంకటేశ్వర చారి, సారంగపాణి, యాకన్న, నిర్మల, కేతమ్మతో పాటు హైస్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కల్వరాలలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**వీపనగండ్ల, జూన్ 3 -నవభూమి:** వీపనగండ్ల మండల పరిధిలోని కల్వల గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి నాగరాజు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నాగర్ కర్నూల్ జిల్లా పర్యటక అధికారి కల్వరాల నరసింహ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంకట రాజయ్య, ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది విద్యార్థులు పాల్గొని రాష్ట్ర గీతాన్ని ఆలపించారు.

## ప్రభుత్వం రైతాంగానికి అండ

**ఖమ్మం-నవభూమి:** చరిత్రలో ఎన్నడూ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో రైతులు ఈ ఏడాది ధాన్యం పండించారని, 65 మెట్రిక్ టన్నుల ధాన్యం రైతాంగం పండించారని, రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. గురువారం ఖమ్మం జిల్లా లో డిప్యూటీ సీఎంతోపాటు ఇన్చార్జ్ మంత్రులు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ప్రభుత్వం రైతాంగానికి అండగా నిలబడిందని, ధాన్యం కొనుగోలుకు సంబంధించి రైతాంగానికి వారం రోజుల్లలో వారి ఎకౌంట్లలో డబ్బులు వేస్తామని భట్టి విక్రమార్క చెప్పారు. ఇది రాష్ట్ర ప్రభుత్వ విజయమని, రాష్ట్ర వ్యాప్తంగా అధికారులు అందరికీ ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నానని భట్టి విక్రమార్క అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళు ..దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ఐదు లక్షల రూపాయలు ఇచ్చి ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తున్నామని, ప్రతి నియోజకవర్గానికి ఒకేసారి 3,500 కేటాయించి నిర్మాణ పనులు ప్రారంభిస్తున్నామని తెలిపారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి నిరంతరం ఇళ్ల మంజూరు ప్రక్రియ

## కాటారంలో ఘనంగా
# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు







**కాటారం, జూన్ 2 -నవభూమి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో సోమవారం రోజున తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వేడుకలను ఘనంగా నిర్వహించారు. వివరాల్లోకి వెళితే మండల కేంద్రం లోని అంబేద్కర్ కూడలిలో మండల కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి జెండా ఆవిష్కరణ చేసి శుభాకాంక్షలు తెలియజేసారు. అలాగే మండల బిఆర్ఎస్ పార్టీ ఆద్వర్యం లో మండల బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి జోడు శ్రీనివాస్ పార్టీ నాయకులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించి స్వీట్లు పంపిణీ చేశారు. మండల రెవిన్యూ కార్యాలయం లో కాటారం తహశీల్దార్ నాగరాజు, మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో కాటారం ఎంపిడిఓ అడ్డూరి బాబు, మండల పంచాయతీ అధికారి వీరస్వామి, కాటారం పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ మ్యాక అభినవ్, డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి, కాటారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి షకీర్ ఖాన్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కాటారంలో డాక్టర్. మౌనిక, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం వద్ద చైర్మన్ ప్రశాంత్, కాటార జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాలు, కాటారం ఎక్సైజ్ స్టేషన్ లో ఎస్ఐ కిష్టయ్య, అటవీ శాఖ కార్యాలయం వద్ద అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించి స్వీట్లు, పండ్లు పంపిణీ చేసి తెలంగాణ రాష్ట్ర విశిష్టతను వివరించారు. కాటారం మండలం లోని గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో, గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద, వివిధ పార్టీల వారు కూడా పార్టీలకు అతీతంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అధికారులు, నాయకులు మాట్లాడుతూ.. శుభకార్యం తల పెట్టేటప్పుడు దేవుడిని, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజు తెలంగాణ అమరుల త్యాగాలను స్మరించుకోవడం మన ధర్మం అన్నారు. అది వారి త్యాగానికి మనం ఇచ్చే గొప్ప గౌరవం అని అన్నారు. జై తెలంగాణ.. ఇది నినాదం కాదని యావత్తు తెలంగాణ ప్రజల శ్వాస అని, అంతేకాదు అస్తిత్వం, ఆరాటం, పోరాటం, ఆత్మగౌరవం, చైతన్యం, భావోద్వేగం అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం అసువులు బాసిన త్యాగధనులకు వేల వేల వందనాలు.. అరవై ఏండ్ల తెలంగాణ అస్తిత్వ ఉద్యమాల్లో వారి పోరాటం, అమరం, అజరామరం.. వారి త్యాగం, వారి త్యాగ స్ఫూర్తి నిరూపమానం అన్నారు. జీవితాన్ని త్యాగం చేయడమంటే మాటలు కాదు. అయినా ఏండ్ల తెలంగాణ కలను నిజం చేయడం కోసం వారు తమ ప్రాణాలను తృణప్రాయంగా త్యజించారు. నా వల్ల నైనా తెలంగాణ రాష్ట్రం రావాలి అని విద్యార్థి శ్రీకాంత్ చారి, పోలీసు కానిస్టేబుల్ కిష్టయ్య, సిరిపురం యాదయ్య, వేణుగోపాల్, యాదిరెడ్డి లాంటి వందల మంది ప్రాణాలర్పించారన్నారు. తెలంగాణ ఉద్యమంలో బలిదానాలు చేసుకుంది కేవలం 459 మందే అని గత ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. కానీ ఉవ్వెత్తున ఎగిసిపడ్డ ఉద్యమం లో 1200 మందికి పైగా ఉద్యమకారులు ప్రాణాలు అర్పించారు అని అన్నారు. కాటారం మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య మాట్లాడుతూ అమరులైన బిడ్డలను కోల్పోయిన ఆ కుటుంబాలను రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం తప్పకుండా ఆదుకుంటుంది అని











అన్నాడు. తెలంగాణ అమర వీరుల స్ఫూర్తితో వారి ఆశయ సాధనకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని, వారు కలలు కన్న తెలంగాణ పునర్నిర్మాణానికి చిత్త శుద్ధితో కృషి చేస్తామన్నారు. వందలాది అమరుల త్యాగ ఫలం ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం అని వారి స్ఫూర్తి నిత్యం మదిలో మెదిలేల వీరుల త్యాగం భవిష్యత్ తరాలకు తెలిపేలా మనందరం సమిష్టి గా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, రాజకీయ నాయకులు, కార్యకర్తలు, అంగన్వాడి టీచర్లు, విద్యార్థి సంఘాలు, ప్రజా సంఘాలు, గ్రామ ప్రజలు, వ్యాపారస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజల ఆకాంక్షలు ఇంకా నెరవేరలేదు: టిపిటిఎఫ్ జిల్లా కార్యదర్శి రాచకొండ ఉపేందర్



**మహబూబాబాద్ టౌన్, జూన్ 2, -నవభూమి:** తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) మహబూబాబాద్ మండల శాఖ ఆధ్వర్యంలో అమరవీరుల స్థూపం (కోర్టు సెంటర్) వద్ద ఘనంగా నివాళులు అర్పించి, ఉద్యమ నాయకులను స్మరించారు. ఈ సందర్భంగా టిపిటిఎఫ్ జిల్లా కార్యదర్శి రాచకొండ ఉపేందర్ మాట్లాడుతూ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణకు నీళు ్లు, నిధులు, నియామకాల విషయంలో అన్యాయం జరిగిందని, తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడితేనే ప్రజలకు న్యాయం జరుగుతుందని, 1969 తొలి దశ ఉద్యమం నుంచి 2009 మలిదశ ఉద్యమం వరకు సకల జనుల పోరాటం, ప్రాణత్యాగాల ఫలితంగానే 2014 జూన్ 2న తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని తెలిపారు. అయితే, ప్రజల ఆకాంక్షలు ఇంకా పూర్తిగా నెరవేరలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ సూచించినట్లు, భౌగోళిక తెలంగాణ సాధించినంత మాత్రాన సరిపోదని, ప్రజాస్వామిక తెలంగాణ ఏర్పడితేనే ప్రజలందరికీ న్యాయం జరుగుతుందని ఆయన అన్నారు. భవిష్యత్తులో సామాజిక తెలంగాణ కోసం ప్రజలు పోరాడాల్సిన అవసరం ఉందని, ఈ ఉద్యమంలో ప్రగతిశీల భావాలు గల ఫెడరేషన్ కార్యకర్తలు భాగస్వాములు కావాలని రాచకొండ ఉపేందర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సోమ విష్ణువర్ధన్, మహబూబాబాద్ మండల అధ్యక్షులు ఘనపురం భిక్షపతి, ప్రధాన కార్యదర్శి సరెడ్డి లింగారెడ్డి, ఉపాధ్యక్షులు గునిగంటి శ్రీనివాస్, కార్యదర్శులు విఎండి రఫీక్, సోమ రవి, జిల్లా కౌన్సిలర్లు చిందం శ్రీనివాస్, భూక్య జబర్ లాల్, దబ్బా నరేష్, జీవోల కమిటీ కన్వీనర్ నేలపోగుల దుర్గయ్య, వివిధ మండలాల బాధ్యులు వై యాకయ్య, కొత్త వెంకటేశ్వర్లు, జి ప్రకాశం, సీనియర్ కార్యకర్తలు కడారి మల్లికార్జున్, బానోతు రవీందర్, టి. ప్రభాకర్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సంక్షేమ సారధి మంత్రి సీతక్క

**మంగపేట, ఏప్రిల్ 02-నవభూమి:** సంక్షేమ సారధి దళిత బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు శ్రమించే శ్రామికురాలు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క అని రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ కమిటీ మెంబర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి అన్నారు సోమవారం ఆయన మండలంలోని అకినేపల్లి మల్లారం గ్రామపంచాయతీ కార్యాలయంలో జరిగిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు అనంతరం ఇందిరమ్మ గృహాల మంజూరి పత్రాల పంపిణీ కార్యక్రమానికి హాజరయ్యారు ఈ సందర్భంగా సాంబశివరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం జనారంజక పాలన కొనసాగిస్తుందని సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ అగ్రగామిగా నిలుస్తోందని అన్నారు వెనుకబడిన ములుగు జిల్లా మంత్రి సీతక్క ప్రత్యేక చొరవతో సంక్షేమ మరియు అభివృద్ధి పథకాలతో ప్రగతి పథంలో పయనిస్తుందన్నారు అనంతరం ఇందిరమ్మ పక్కా గృహాలు మంజూరైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆమని కారోబార్ శెట్టిపల్లి వెంకటేశ్వర్లు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ మోయనుద్దీన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నాసిరెడ్డి నాగిరెడ్డి దూలిపాల బాలకృష్ణ లక్కీ వెంకన్న కటుకూరి శేషయ్య చెట్టుపల్లి పూలమ్మ ఇందిరమ్మ కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు



# వీపనగండ్ల మండలంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు







**వీపనగండ్ల జూన్ 3 -నవభూమి:** వీపనగండ్ల మండల కేంద్రంతో పాటు పరిధిలోని వివిధ గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయంలో తహశిల్దార్ వరలక్ష్మి, ఎంపీడీవో కార్యాలయంలో శ్రీనివాసరావు, వ్యవసాయ కార్యాలయంలో డాకేశ్వర్ గౌడ్, మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు మద్దుగం శాంతమ్మ, ఏపీఎం బుచ్చన్న, సామాజిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల వైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్, గ్రామపంచాయతీ కార్యాలయంలో తాసిల్దార్ వరలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి రమేష్ రెడ్డి జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోదల బీరయ్య యాదవ్, ఎస్ రవీందర్ రెడ్డి, మండల రేషన్ డీలర్ల అధ్యక్షుడు బసవరాజు గౌడ్, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు వంగల వెంకటరెడ్డి, ఎత్తం కృష్ణయ్య,డిజె శివ, గోపి, ఆయా కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పాలకుర్తిలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**పాలకుర్తి -నవభూమి:** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పసునూరి నవీన్ కుమార్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పసునూరి నవీన్ కుమార్ జాతీయ జెండా, బిఆర్ఎస్ పార్టీ జెండాను ఎగురవేసి, పాలకుర్తి మండల ప్రజలకు అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పుస్కూరి శ్రీనివాస్ రావు పాలకుర్తి మాజీ జెడ్పీటీసీ,బొబ్బల అశోక్ రెడ్డి,ఎఫ్ ఏసీఈ ఎస్ ఛైర్మెన్,మాచర్ల ఎల్లయ్య బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి,కడుదుల కరుణాకర్ రెడ్డి పాలకుర్తి పట్టణ అధ్యక్షులు,కారుపోతుల వేణు,బానోత్ మహేందర్ నాయక్,బెల్లి యుగెందర్,కోలా నారాయణ గౌడ్,యాకుబ్ నాయక్,బానోత్ వెంకట్ నాయక్,జిట్టబోయిన కొమురెల్లి,జీడీ మనోహర్,మామిండ్ల శోభన్ బాబు,గాదెపాక శ్రీనివాస్,ఎండీ యాకుబ్,కమ్మగాని వెంకటేశ్వర్లు,కాసోజు రాము,ఉప్పల సాయి,ఎండి రాజ్ మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు




# అంగన్వాడి అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాన్నిచేపట్టాలని సూచించిన జిల్లా సంక్షేమ అధికారి



**సిరిసిల్ల జూన్ 2 -నవభూమి:** జిల్లా వేములవాడ ప్రాజెక్టు పరిధిలోని చెక్కపల్లి మరియు వేములవాడ అర్బన్ పరిధిలో సెక్టార్ పరిధిలో జరుగుతున్న అంగన్వాడీ టీచర్ల నెలవారి సమీక్షా సమావేశానికి హాజరు కావడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి పీ లక్ష్మీరాజ్యం మాట్లాడుతూ అంగన్వాడి అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని చేపట్టాలని ప్రతి ఒక్కరికి ప్రతి ఒక్క పిల్లల్ని అంగన్వాడి పాఠశాలలో చేర్పించే విధంగా అంగన్వాడీ టీచర్లు ఆయాలు సూపర్వైజర్లు సిడిపిఓ కృషి చేయాలని సూచించారు అలాగే ప్రతి గ్రామంలో సర్వే చేయడం అలాగే బడి బయట ఉన్న బడిడు పిల్లల్ని గుర్తించడం వారిని తిరిగి పాఠశాలలో చేర్పించడం లాంటి కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు... అలాగే పిల్లలలో శారీరకపరమైన మానసికపరమైన ఎదుగుదల లోపాలు ఏవైనా ఏర్పడినప్పుడు వాటిని గుర్తించడం వాటిని సవరించడం కోసం ఎర్లీ డిటెక్షన్ సంబంధించిన ప్రశ్నలని విద్యార్థులతో పరిశీలించాలని సూచించారు. అలాగే ఈ కార్యక్రమంలో మహిళ సాధికారికత కేంద్రం కోఆర్డినేటర్ రోజా మాట్లాడుతూ బడి బయట ఉన్న పిల్లల్ని గుర్తించకపోతే వారికి చైల్డ్ మ్యారేజ్ చేసే అవకాశాలు ఉంటాయి కాబట్టి వారిని తప్పనిసరిగా గుర్తించి ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలో వారికి అడ్మిషన్లు కల్పించాలని సూచించారు. వారి వివరాలు ఒకవేళ ఉన్నట్లయితే కార్యాలయానికి పంపిస్తే ఇట్టి విషయంలో సహకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు నిర్మల అంజమ్మ పాల్గొన్నారు

# నాగ్సాన్ పల్లి ఉన్నత పాఠశాలలో వేసవి శిబిరం

**పాపన్నపేట-నవభూమి:** అగస్త్య అంతర్జాతీయ ఫౌండేషన్ ఆద్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నాగ్సాన్ పల్లి లో సోమవారం వేసవి శిబిరాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాంకిషన్, పాఠశాల %యూరాజ% చైర్మన్ జ్యోతి ప్రారంభించడం జరిగింది. ఈ వేసవి శిభిరం ఈ నెల 10వ తేది వరకు ఉదయం 8గంటల నుండి 12 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని రాంకిషన్ తెలిపారు. ఈ వేసవి శిబిరంలో ఇంజనీరింగ్ ఆధారిత అభ్యాసం కృత్యాలు(%జుదీూ% కృత్యాలు), ఆర్ట్, క్రాఫ్ట్, ఒరిగామి, సైన్స్ కృత్యాలు మరియు సరదా ఆటలను నిర్వహించడం జరుగుతుందని ఆగస్త్యా వాలంటీర్లు శ్రీకాంత్, వెంకటేశం, దిగంబర్ లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, అశోక్ కుమార్, సిద్దేశ్వర్ రేఖ, ముజీబ్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.





# సింగరేణి ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**(1వపేజీ తరువాయి)** విద్యుత్ సంస్థలకు , మరో రెండు వేల చిన్న పరిశ్రమలకు కూడా బొగ్గు అందిస్తున్నాం. ఈ విధంగా మన సంస్థ రాష్ట్ర సేవలో, దేశ సేవలో తరిస్తూ వస్తోంది. ఇది మనందరికీ ఎంతో గర్వకారణమన్నారు.

136 సంవత్సరాలుగా మనం బొగ్గు తవ్వుతూ వస్తున్నాం కాబట్టి, సింగరేణికి లీజు కలిగి ఉన్న బొగ్గు బ్లాకుల్లో బొగ్గు నిల్వలు దాదాపుగా తగ్గిపోతున్నాయి. ఇంకా 1,633 మిలియన్ టన్నుల బొగ్గు మాత్రమే మిగిలి ఉంది. తెలంగాణ రాష్ట్రంలో గతంలో ఎక్కడ బొగ్గు ఉన్నా అది సింగరేణిదే, సింగరేణి తవ్వి తీయాల్సిందే అని అనుకునేవాళ్ళం. కానీ ఇప్పుడు అలా వీలు కాదు. బొగ్గు పరిశ్రమలో చాలా మార్పులు వచ్చాయి. అవి మనందరికీ తెలియాలి.

పెరుగుతున్న దేశ విద్యుత్ అవసరాలు తీర్చడం కోసం కేంద్ర ప్రభుత్వం వారు బొగ్గు ఉత్పత్తిని బాగా పెంచాలన్న ఉద్దేశంతో ప్రభుత్వ సంస్థలతో పాటు ప్రైవేటు సంస్థలు కూడా బొగ్గు తవ్వే అవకాశం కల్పిస్తూ కొత్త చట్టాలను తీసుకురావడం జరిగింది. దీని ప్రకారం దేశంలోని అన్ని బొగ్గు గనులను ఇకపై కేటాయింపు మార్గం ద్వారా గానీ వేలంపాట మార్గం ద్వారా గానీ మాత్రమే పొందే అవకాశం ఉంది. అది సింగరేణి అయినా కోల్ ఇండియా అయినా సరే. కాబట్టి సింగరేణి సంస్థ కొత్త బొగ్గు బ్లాకుల కోసం ఇతరులతో పోటీ పడి సాధించుకోవాల్సిన పరిస్థితి నేడు ఏర్పడింది. రాష్ట్ర ప్రభుత్వం వారి సహకారంతో, ముఖ్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎ. రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు చొరవ, సహకారంతో మనం కొత్త గనులు సాధించడం కోసం తీవ్ర ప్రయత్నం చేస్తున్నామన్నారు. లీజు ప్రాంతంలో ఐదు ఓపెన్ కాస్ట్ గనులు, ఆరు భూగర్భగనుల కోసం ప్రయత్నిస్తున్నాం. ఈ ఏడాది కొత్తగూడెంలో వీకే ఓపెన్ కాస్ట్ గని, ఇల్లందులో జేకే ఓపెన్ కాస్ట్, బెల్లంపల్లిలో గోలేటి ఓపెన్ కాస్టు, రామగుండంలో రామగుండం కోల్ మైన్ ప్రారంభించుకోబోతున్నాం. ఇవి కాక ఇతర రాష్ట్రాల్లో కూడా బొగ్గు బ్లాక్ లను కేటాయింపు ద్వారా గానీ లేదా వేలంపాటలో పాల్గొని గానీ సాధించాలని ప్రయత్నిస్తున్నాం.

దీనిలో భాగంగానే ఇటీవల మనం ఒడిశా రాష్ట్రంలో ఏడాదికి కోటి టన్నులు ఉత్పత్తి చేసే ఒక పెద్ద ఓపెన్ కాస్ట్ గనిని రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి చొరవ, సహకారంతో ప్రారంభించుకున్నామన్నారు 136 సంవత్సరాల చరిత్రలో ఇది ఒక చారిత్రక ఘట్టం! తొలిసారిగా మనం దేశంలోని ఇతర రాష్ట్రంలోకి అడుగుపెట్టాం. ఇది ఒక ఆరంభం మాత్రమే. ఇకపై ఇంకా ఇతర రాష్ట్రాలలో కూడా బొగ్గు బ్లాకులు, ఇతర ఖనిజ గనులు సాధించ బోతున్నామని, తద్వారా సింగరేణి సంస్థ జాతీయ స్థాయికి ఎదగబోతుందని తెలియజేస్తున్నాను. కానీ ఇక్కడ మరో ముఖ్యమైన సవాలును మన కంపెనీ ఎదుర్కొంటుంది. ఆ సవాలు ఏమిటి మన బాధ్యత ఏమిటి అనేది తెలుసుకుందాం..!

ఇంతకుముందు చెప్పినట్లు దేశంలో, రాష్ట్రంలో కూడా మనతో పాటు బొగ్గు తీసే ప్రైవేటు, ప్రభుత్వ సంస్థలు రంగంలోకి దిగాయి. ప్రభుత్వ సంస్థలతో పోలిస్తే ప్రైవేటు వాళ్ళు తక్కువ ఖర్చుతో బొగ్గును ఉత్పత్తి చేసి, తక్కువ ధరకే బొగ్గు అమ్మే అవకాశం ఉంది. మనకన్నా తక్కువ ధరకు బొగ్గు అమ్మేవాళ్ళు దొరికేసరికి మన వినియోగదారులు ఇప్పుడు అటువైపు మొగ్గు చూపుతున్నారు. 40-50 ఏళ్ల నుంచి మనతో వ్యాపార బంధం ఉన్న వినియోగదారులు కూడా ఇప్పుడు బొగ్గు ధర విషయంలో మన నుంచి దూరం అవుతున్న బాధాకర పరిస్థితి కనిపిస్తోంది. వినియోగదారులు మన బొగ్గు కొనకపోతే మనం ఈ బొగ్గు ఉత్పత్తి చేసినా ఏమిటి ప్రయోజనం? తక్కువ ధరకు బొగ్గు అమ్మాలంటే తక్కువ ఖర్చుతో మనం బొగ్గు ఉత్పత్తి చేయాలి. మరి అలా చేస్తున్నామా?? లేదు! మన సగటు బొగ్గు అమ్మకం ధర టన్నుకు దాదాపు 4,058 కానీ భూగర్భ గనుల్లో అయితే టన్నుకు 12,000 వేల రూపాయలు అంటే ఒక టన్ను బొగ్గు అమ్మితే మనకు వచ్చే నష్టం 8 వేల పైనే అన్నమాట. ఇదీ మన భూగర్భ గనుల్లో పరిస్థితి. అట్లాగే ఓపెన్ కాస్ట్ గనుల్లో కూడా బొగ్గుఉత్పత్తి ఖర్చు బాగానే ఉంది. బొగ్గు ఉత్పత్తి ఖర్చుకి, అమ్మకం ధరకి పెద్ద తేడా లేదు. పక్కనే ఉన్న కోల్ ఇండియా కంపెనీల కన్నా, ఇతర కంపెనీల కన్నా మనం ఎక్కువ ధరకు బొగ్గు అమ్ముతున్నాం. కనుక వినియోగదారులు మనకి దూరం అవుతున్నారు. ఇది చాలా ప్రమాదకరం.

మన వినియోగదారులు మనతోనే ఉండాలి అంటే కనీసం టన్నుకి వెయ్యి రూపాయల ఉత్పత్తి ఖర్చులు తగ్గించుకోవాలి. ఉత్పత్తి ఖర్చులు తగ్గించాలంటే ఏం చేయాలి? మన పని విధానం పూర్తిగా మార్చుకోవాలి. షిఫ్ట్ సమయం 8 గంటలు పూర్తిగా మనం పని చేయటమే కాకుండా మనం వాడే యంత్రాలతో కూడా పని చేయించాలి. అప్పుడే ఉత్పత్తి పెరుగుతుంది ఉత్పత్తి ఖర్చు తగ్గుతుంది. ఇది అందరూ గమనించాలి. ఇదే మన ముందు ఉన్న ప్రధానమైన సవాలు. భూగర్భంలో ఎస్ డి ఎల్ యంత్రాలు రోజుకు 14 గంటలు పని చేయాల్సి ఉండగా సగటున ఇవి 8 గంటలకన్నా ఎక్కువ పనిచేయటం లేదు. కాబట్టి ఒక్కొక్క యంత్రం రోజుకు 130 టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయాల్సి ఉండగా కేవలం 88 టన్నులు మాత్రమే ఉత్పత్తి చేస్తుంది. అలాగే ఎల్ హెచ్ డి యంత్రాలు కూడా రోజుకు 14 గంటలు పని చేయాల్సి ఉండగా...6 గంటలకన్నా ఎక్కువ పని చేయడం లేదు. ఫలితంగా రోజుకు ఒక్కో ఎల్ హెచ్ డి యంత్రం 250 టన్నుల బొగ్గు తీయాల్సి ఉండగా ఇవి 80 టన్నులు మాత్రమే ఉత్పత్తి చేస్తున్నాయి. ఇది చాలా విచారకరం. ఈ ధోరణి వల్లనే భూగర్భ గనులు దారుణమైన నష్టాలను చవిచూస్తున్నాయి. భూగర్భ గనులు నష్టాలనుంచి బయటపడాలంటే ఎస్ డి ఎల్, ఎల్ హెచ్ డి యంత్రాలు ప్రస్తుతం పని చేస్తున్న 7 గంటల సమయాన్ని కనీసం 14 గంటలకు పెంచాలి. ఎస్డీఎల్ యంత్రం రోజుకు 130 టన్నులు, ఎల్ హెచ్ డి యంత్రం రోజుకు 250 టన్నులు ఉత్పత్తి చేయాల్సిన అవసరం ఉంది. ఇక భూగర్భంలో కోల్ కట్టర్లు ప్రస్తుతం సగటున మూడు బ్లాస్టులు చేసి 40 ఉళులు దగాయిస్తున్నారు. వీటిని కనీసం నాలుగు బ్లాస్టులకు పెంచి 50 ఉళులు దగాయించాలి. అప్పుడే ఉత్పత్తి పెరుగుతుంది. అలాగే కంటిన్యూయస్ మైనర్, లాంగ్ వాల్ యంత్రాలు కూడా లక్ష్యం కన్నా తక్కువ గంటలు పనిచేస్తూ తక్కువ ఉత్పత్తి సాధిస్తున్నాయి. భూగర్భ గనుల్లో పై విధంగా యంత్ర వినియోగం చాలా తక్కువగా ఉండటం వల్ల తీవ్ర నష్టాలు వస్తున్నాయి. గత ఐదు సంవత్సరాల కాలంలో సింగరేణి సంస్థలో ఉన్న భూగర్భ గనుల లో కలిగిన నష్టం 13,093 కోట్ల రూపాయలు. ఇది ఆలోచించాల్సిన విషయమే కదా! మరి నష్టాలను ఎలా పూడ్చుకుంటున్నాము అంటే ఓపెన్ కాస్ట్ గనుల నుంచి కొంత, మనకున్న డిపాజిట్స్ నుంచి వచ్చిన వడ్డీలు, సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం నుంచి వస్తున్న లాభాలతో ఈ నష్టాలను పూడ్చుకుని లాభాలు చూపించగలుగుతున్నాము.

ఓపెన్ కాస్ట్ గనుల్లో కూడా షవల్స్ వినియోగం 74 శాతం మాత్రమే ఉంది. కంపెనీలో ఉన్న 66 షవల్స్ రోజుకు 19 గంటలకు పైగా అందుబాటులో ఉన్నప్పటికీ వీటిని కేవలం 12 గంటల మాత్రమే మన వాళ్ళు వినియోగిస్తున్నారు. కంపెనీలో ఉన్న 425 డంపర్లు రోజుకు 18 గంటలు అందుబాటులో ఉన్నప్పటికీ 8 గంటలు మాత్రమే వినియోగిస్తున్నారు. ఇక కంపెనీలో ఉన్న 48 డ్రిల్స్ రోజుకి దాదాపు 20 గంటలు అందుబాటులో




ఉన్నప్పటికీ విచారకరంగా కేవలం ఐదున్నర గంటలు మాత్రమే వినియోగిస్తున్నాము... దీనిని బట్టి మన 8 గంటల డ్యూటీ షిఫ్ట్ లో ఎంత తక్కువ సమయం పని చేస్తున్నాము ఎంత తక్కువగా భారీ యంత్రాలను వినియోగిస్తున్నాము అనేది తెలిసిపోతుంది. కాబట్టి యంత్రాల వినియోగాన్ని కనీసం 18 గంటలకు పెంచగలిగితేనే మనకు మనుగడ అని గుర్తించండి. అప్పుడు మాత్రమే ఉత్పత్తి ఖర్చులు గణనీయంగా తగ్గించవచ్చు. తద్వారా మనం తక్కువ ధరకు బొగ్గు అమ్మే అవకాశం ఉంటుంది. లేదంటే నష్టాలు తప్పవు.

ఇంతే కాక భూగర్భ గనుల్లో గైర్హాజరు శాతం తీవ్రంగా ఉంది. కనీసం ఏడాదికి 100 మస్టర్లు లేని వారి సంఖ్య 1,585 ఉంది. మిగిలిన ఉద్యోగుల్లో కూడా హాజరు శాతం చాలా తక్కువగా ఉంది. ఏడాదికి 365 రోజుల్లో కంపెనీ సెలవులు, ఆదివారాలు, మనకున్న వ్యక్తిగత సెలవులు మొత్తం వంద రోజులు పోయినప్పటికీ ఇంకా మిగిలిన 260 రోజులు విధులకు హాజరు కావలసి ఉంది. కానీ సగటున కేవలం 217 రోజులు పని చేస్తున్నారు. దాదాపు 14 వేలమంది కార్మికులు నెలకు 21 రోజుల కన్నా తక్కువ పని చేస్తున్నారు. దీనివల్ల ఏమవుతుంది? పనులు నిలిచిపోతున్నాయి. ఉత్పత్తి తగ్గిపోతుంది. ఉత్పాదకత పడిపోతుంది. కాబట్టి ఉత్పత్తి ఖర్చు విపరీతంగా ఉంటుంది. సింగరేణిలో ముఖ్యంగా కొత్తగా ఉద్యోగాల్లో చేరిన వారిలో ఈ గైర్హాజరు ఎక్కువ ఉంది. ఈ విషయాన్ని యాజమాన్యం చాలా తీవ్రంగా తీసుకుంటుందని తెలియజేస్తున్నాను.. గైర్హాజరుని ఇకపై ఉపేక్షించబోము అని తెలియజేస్తున్నాను. అంతేకాదు డ్యూటీకి వచ్చి కూడా సరిగా పనిచేయకపోవడం అనేది క్షమించరాని నేరం. హాజరు పడి బయటికి వెళ్లిపోవడం, డ్యూటీలో ఉండి పనిచేయకుండా ఉండడం తీవ్రమైన తప్పుగా యాజమాన్యం భావిస్తుంది. ఇటువంటి వారిపై కఠినమైన చర్యలు ఉంటాయని హెచ్చరిస్తున్నాను. గైర్హాజరవుతున్న కొందరి వల్ల ఆ గని దివాలా తీసే పరిస్థితి..., మూతపడే పరిస్థితి వస్తుంది. అంటే మిగిలిన కార్మికులకి కూడా నష్టం జరగుతుందన్నమాట. కనుక గైర్హాజరవుతున్న కార్మికులను విధులకు హాజరు అయ్యే విధంగా తోటి వారు చూడాల్సిందిగా కోరుతున్నాను. ఓపెన్ కాస్ట్ గనుల్లో కూడా భారీ యంత్రాల వినియోగం పూర్తిస్థాయిలో జరగటం లేదు. పూర్తిస్థాయిలో పని జరిగినట్లయితే మనం కూడా ప్రైవేటు వాళ్ళలాగా అద్భుతమైన ఉత్పత్తిని సాధించగలుగుతాం. మనకున్న 3 క్యూబిక్ మీటర్ల షవెల్ నుంచి మొదలుపెట్టి 15 క్యూబిక్ మీటర్ల షవెల్ వరకు సగటున రోజుకి 12 గంటల కన్నా ఎక్కువ పని చేయటం లేదు. ఇది చాలా బాధాకరం. షావెల్స్ పని గంటలు కనీసం 18 గంటలకు పెంచగలిగితే ఉత్పత్తిని భారీగా పెంచి, ఉత్పత్తి ఖర్చులు తగ్గించుకునే అవకాశం ఉంది. దీనిపై నేను కార్మికులందరికీ వివరించడం కోసం ఇటీవలనే గని చైతన్య యాత్రను నిర్వహించాను. మీ అందరితో మాట్లాడాను. మీరు కూడా ఈ విషయాలను ఒప్పుకుంటూ బాగా పనిచేస్తామని కంపెనీని కాపాడుకుంటామని హామీ ఇచ్చారు. మంచి మంచి సూచనలు చేశారు. మీరిచ్చిన సూచనలను యాజమాన్యం తప్పక పరిగణలోకి తీసుకుంటుందని తెలియజేస్తున్నాను. అలాగే సింగరేణి చరిత్రలో తొలిసారిగా కిందిస్థాయిలో పనిచేసే 1200 మంది సూపర్వైజర్లతో నేను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి గని స్థాయిలో గల సమస్యలపై చర్చించడం జరిగింది. అట్లాగే పెద్దతరం అధికారులు మరో మూడు ఏళ్లలో రిటైర్ అవుతున్న సందర్భంలో ఈ మధ్యనే నేను మేనేజర్, డిప్యూటీ జనరల్ మేనేజర్ స్థాయి అధికారులు దాదాపు 762 మందితో సమావేశమై కంపెనీ పరిస్థితిని వివరించి దీనిని కాపాడుకునే బాధ్యత వారిపై ఉందని తెలియజేయడం జరిగింది.

ఇదంతా దేనికి అంటే, 136 సంవత్సరాల చరిత్ర గల సింగరేణి మరో వందేళ్ళ తర్వాత కూడా ఇట్లాగే కొనసాగాలి అనే మంచి ఉద్దేశంతో చేయడం జరిగింది. కాబట్టి కొత్త గనులు సాధించుకోవడంతోనే సరిపోదు, బొగ్గు మార్కెట్లో ప్రైవేటు వాళ్లతో మనం పోటీ పడాలంటే, మన ఉత్పత్తి ఖర్చు టన్నుకు కనీసం వెయ్యి రూపాయలు తగ్గించాలి. అందుకు పూర్తి పనిగంటలు మనం షిఫ్ట్ లో పని చేయాలి. యంత్రాలతో పని చేయించాలి, గైర్హాజరుని, పని దొంగతనాన్ని అరికట్టాలి ఇవి చేసినప్పుడు మాత్రమే మనం వినియోగదారులకు తక్కువ ధరకు బొగ్గు అమ్మగలం, మన వ్యాపారం కొనసాగించగలమని తెలియజేస్తున్నాను. అదే సమయంలో రక్షణకు, నాణ్యతకు పెద్దపీట వేయాలి. రక్షణలేని ఉత్పత్తి వ్యర్థం. రక్షణతోనే ఉత్పత్తి సాధించాలి. మన సింగరేణి సంస్థ కేవలం బొగ్గు ఉత్పత్తి చేస్తే సరిపోదని ఇతర రంగాల్లో కూడా వెళ్లాలి అనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వ సూచనల ప్రకారం మనం పలు రకాల వ్యాపార విస్తరణ చర్యలు చేపట్టడం జరిగింది. ఈ మధ్యనే మనం రాజస్థాన్ రాష్ట్రంలో గల విద్యుత్ ఉత్పత్తి సంస్థతో కలిసి 1600 మెగా వాట్ల థర్మల్ విద్యుత్తును, 1500 మెగావాట్ల సోలార్ విద్యుత్తును ఉత్పత్తి చేయాలని ఒప్పందం చేసుకోవడం జరిగింది. ఈ ఒప్పందం ప్రకారం ప్రస్తుతం సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం ద్వారా ఉత్పత్తి చేస్తున్న 1200 మెగావాట్ల థర్మల్ విద్యుత్తుకు అదనంగా అక్కడే మరో ఎనిమిది వందల మెగావాట్ల అల్ట్రా సూపర్ క్రిటికల్ థర్మల్ ప్లాంట్ ను నెలకొల్పబోతున్నాం. అలాగే రానున్న కాలంలో నైనీ బ్లాక్ వద్ద మరో 1600 మెగావాట్ల ప్లాంట్ కూడా ఏర్పాటు చేయనున్నాము. దీనితో మన సింగరేణి ఉత్పత్తి చేసే థర్మల్ విద్యుత్తు 4000 మెగావాట్లకు పైగా చేరుకుంటుంది.

ఇక సోలార్ విద్యుత్తును కూడా సింగరేణిలో రెండు దశల్లో కలిపి 504 మెగావాట్ల ప్లాంట్లను పూర్తిచేయనున్నామని, ఇవి కాక తెలంగాణ రాష్ట్రంలోని మానేరు డ్యామ్ పైన 300 మెగావాట్ల సామర్థ్యం గల ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్, మల్లన్న సాగర్ పైన మరో 500 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ ప్లాంటును ఏర్పాటు చేయటానికి నిర్ణయించామని తెలియజేస్తున్నాను.

అంతేకాకుండా ఇతర ఖనిజాలు, కీలక ఖనిజాల రంగంలో కూడా సింగరేణి సంస్థ అడుగు పెట్టాలని నిర్ణయించింది. ఇప్పటికే కన్సల్టెన్సీ ఏజెన్సీలను ఏర్పాటు చేసుకొని అవకాశాలపై అధ్యయనం ప్రారంభించాము. కేంద్ర ప్రభుత్వం కూడా కీలక ఖనిజాల ఉత్పత్తికి అధిక ప్రాధాన్యత ఇస్తుంది కాబట్టి దీన్ని అందిపుచ్చుకొని సింగరేణి సంస్థ ఈ రంగంలోకి దిగాలని నిర్ణయించింది. ఇంతే కాకుండా పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్లాంట్ల నిర్మాణానికి, పవన విద్యుత్తు ఉత్పత్తికికూడా అధ్యయనం ప్రారంభించడం జరిగింది. మణుగూరు ఏరియాకు సమీపంలో పగిడేరు వద్ద ఇప్పటికే జియో థర్మల్ పవర్ ప్లాంట్ ను ప్రయోగాత్మకంగా నిర్మించి విద్యుత్తు ఉత్పత్తి చేయడం జరిగింది. దీని ఆధారంగా అక్కడ 200 మెగావాట్ల సామర్థ్యం గల జియోథర్మల్ ప్లాంట్ కూడా ఏర్పాటు చేయాలని యాజమాన్యం నిర్ణయించిందన్నారు. ఇవన్నీ కూడా సింగరేణి విదేశాల్లో కూడా జాయింట్ వెంచర్ కంపెనీగా కీలక ఖనిజాల ఉత్పత్తి కోసం ఆస్ట్రేలియా లోని క్వీన్స్ ల్యాండ్ తో ఇటీవల అవగాహనకు వచ్చామన్నారు కార్మిక సంక్షేమానికి సంబంధించి ఖర్చుకు వెనకాడకుండా అనేక చర్యలు తీసుకుంటున్న విషయం మీకు తెలుసన్నారు. కార్మికుల ప్రమాద బీమా కోసం పలు బ్యాంకులతో సంప్రదించి దేశంలో మరెక్కడా లేని విధంగా 1 కోటి 25 లక్షల రూపాయల పథకాన్ని అమలు చేయటం జరిగినది. అలాగే కాంట్రాక్ట్ కార్మికులకు కూడా 40 లక్షల రూపాయల ప్రమాద బీమా పథకాన్ని బ్యాంకుల ద్వారా అమలు చేయడం జరిగింది. కార్మికుల పిల్లలకు విదేశీ విద్యా, ఉపాధి అవకాశాల కోసం “చెమట చుక్కలకు తర్ఫీదు” కార్యక్రమాన్ని కూడా ప్రారంభించాము. ఇవి కాక ప్రతీ ఏరియాలో నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల పెరుగుదల కోసం స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే రాష్ట్ర ప్రభుత్వ ఆదేశం మేరకు సింగరేణి విస్తరించిన ప్రతి నియోజకవర్గంలో కనీసం 100 ప్రైవేటు కంపెనీలతో మాట్లాడి మెగా జాబ్ మేళా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతోంది. ఇప్పటికే గోదావరిఖని, భూపాలపల్లి, వైరాలో మెగా జాబ్ మేళా కార్యక్రమాలు నిర్వహించి 12 వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగింది. ఇంకా ఇతర ప్రాంతాల్లో కూడా వీటిని నిర్వహించబోతున్నాము అని తెలియజేస్తున్నాను. ఇంతే కాక సమీప గ్రామాల అభివృద్ధి కోసం కూడా రోడ్లు, పాఠశాల భవనాలు, కమ్యూనిటీ హాల్ లు, మంచినీటి వసతి వంటి అనేక సౌకర్యాలు కల్పించడం జరుగుతోంది. సరస్వతీ పుష్కరాల సందర్భంగా సింగరేణి సంస్థ అనేక ప్రత్యేక ఏర్పాట్లు చేసిన సంగతి మీ అందరికీ తెలుసు.

# రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రైజింగ్







**(1వపేజీ తరువాయి)** రైతుకు పెట్టుబడి సాయం పెంచి, రైతుభరోసా పథకం కింద ఎకరానికి 12,000 రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తున్నాం. రైతులు పండించిన ప్రతి గింజనూ కొనుగోలు చేస్తూ, ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లో రైతు ఖాతాలో నగదు జమచేయడం జరుగుతోంది. గత ఏడాది 2.90 కోట్ల టన్నుల ధాన్యం పండించి తెలంగాణ రైతులు దేశానికే ఆదర్శంగా నిలిచార, న్నారు. అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 10 వేల రూపాయలు పరిహారం ఇస్తున్నాం. సన్న ధాన్యానికి క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ చెల్లిస్తున్నాం. భూమి లేని వ్యవసాయ కూలీల కుటుంబానికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఏడాదికి 12 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేయటం జరుగుతోంది.

నిరుపేదలకు సన్నబియ్యం

పేదల ఆకలి తీర్చటంతోపాటు, వారు ఆత్మగౌరవంతో జీవించేందుకు ఇందిరమ్మ ఇళ్ళు, సన్నబియ్యం పథకాలను అమలుచేస్తున్నాం.

**ఎస్సీవర్గీకరణతో సామాజిక న్యాయం**

సంక్షేమంతోపాటు సామాజికన్యాయంలో సయితం తెలంగాణ దేశానికి దిశానిర్దేశం చేస్తోందని, దేశంలో ఎస్సీ వర్గీకరణ చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ అన్నారు. పారదర్శకంగా కులగణన నిర్వహించి, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది.

**యువతకు ఉపాధి, ఉద్యోగాలు**

ఈ రాష్ట్ర యువతే ప్రజా ప్రభుత్వ నిజమైన నిర్మాతలు. వారి భవిష్యత్తుకు గ్యారెంటీ ఇస్తూ, యువత ఉపాధి, ఉద్యోగ కల్పనే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోంది. మొదటి ఏడాదిలోనే 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీచేసింది. 3 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించి, ప్రయివేటు రంగంలో లక్ష ఉద్యోగాలు సృష్టిస్తున్నాం. రాజీవ్ అభయ హస్తం పథకం కింద సివిల్స్ చదివే వారికి ఆర్థిక సహాయం అందిస్తున్నాం. తెలంగాణను ట్రిలియన్ డాలర్ ఎకానమీ స్టేట్ గా మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. విద్యా వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పుకు శ్రీకారం చుట్టాం. 25 ఎకరాల సువిశాల విస్తీర్ణంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూళ్ళ నిర్మాణానికి శ్రీకారం చుట్టాం. 58 పాఠశాలల నిర్మాణం చేపట్టాం.

రాష్ట్రంలో 4లక్షల 50 వేల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం లక్ష్యమని ఇప్పటికే గృహనిర్మాణాల ప్రారంభమయ్యాయన్నారు. గిరిజనుల భూములకు సాగునీరు, విద్యుత్ సదుపాయానికి ఇందిర సౌర గిరి జల వికాసం కార్యక్రమం ప్రారంభించామని, హైదరాబాద్ నగరాన్ని అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధమయ్యాయన్నారు.

మెట్రో విస్తరణకు శ్రీకారం చుట్టామని. జీ.హెచ్.ఎం.సి లో కంటోన్మెంట్ విలీనం చేయాలన్న ప్రజల చిరకాల వాంఛను నెరవేర్చామని, ఫ్యూచర్ సిటీ పేరుతో 30 వేల ఎకరాలలో సరికొత్త నగర నిర్మాణానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. అవుటర్ రింగ్ రోడ్డు లోపల నగరాన్ని కోర్ అర్బన్ తెలంగాణ గా, ఔటర్ రింగ్ రోడ్డు- ప్రతిపాదిత రీజినల్ రింగ్ రోడ్డు మధ్య ప్రాంతాన్ని అర్బన్ తెలంగాణ గా, రీజినల్ రింగ్ రోడ్డు ఆవల ప్రాంతాన్ని రూరల్ తెలంగాణ గా నిర్ణయించాం. వరంగల్ విమానాశ్రయాన్ని సాధించాం.

విశ్వ వేదికపై తెలంగాణ

తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచ వేదికపై ఆవిష్కరించడంలో విజయం సాధించాం. అమెరికా, దక్షిణ కొరియా, సింగపూర్, దావోస్, జపాన్ దేశాలలో పర్యటించి బారీగా పెట్టుబడులు సాధించాం.

**హైదరాబాద్ వేదికగా పలు గ్లోబల్ ఈవెంట్లు నిర్వహించాం**

ఏ ఐ గ్లోబల్ సమ్మిట్, బయో ఏషియా సదస్సు, ప్రపంచ సుందరి పోటీలను విజయవంతంగా నిర్వహించాం. తెలంగాణ రైసింగ్ 2047 నేపథ్యంలో మన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను అన్ని రంగాల్లో అగ్రస్థానంలో నిలుపుటకు పలు అభివృద్ధి కార్యక్రమాలుకు నాంది పలుకుతున్నాము.

నీటిపారుదల శాఖ: సీతారామ ఎత్తిపోతల పథకం ప్రధాన కాలువ పనులు పూర్తి అయ్యి 3 పంప్ హౌసులు ప్రారభించండం జరిగింది.

ప్రధాన కాలువ నుండి ఏన్కూర్ లింక్ కెనాల్ ద్వారా నీటి విడుదల జరిగినది. ఉప ప్రధాన కాలువ పనుల టెండర్లు జరుగుతున్నవి.

ఈ ప్రాజెక్ట్ ద్వారా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 1,57,574 ఎకరముల కొత్త ఆయకట్టుకు మరియు చిన్న నీటి తరహా చెరువుల క్రింద గల 42,935 ఎకరముల స్థిరీకరించుటకు ప్రతిపాదించబడినది. సీతమ్మ సాగర్ బహుళార్థక సాధక ప్రాజెక్ట్ కొరకు 3123 ఎకరములు భూ సేకరణ పూర్తి అయినది. మధ్యతరహా సాగునీటి ప్రాజెక్టుల ద్వారా (పెద్దవాగు, తాలిపేరు, కిన్నెరసాని) 37,060 ఎకరములకు, 2354 చిన్న తరహా నీటిపారుదల వనరులు కలవు వీటి యొక్క ఆయకట్టు 129058 నీటిపారుదల వసతి కల్పించబడుచున్నది.

రహదారులు మరియు భవనముల శాఖ: గత ఆర్థిక సంవత్సరంలో 415 కోట్ల రూపాయలతో 108 రహదారుల పనులు చేపట్టగా అందులో 75 పనులు పూర్తికాగా 33 పనులు పురోగతిలో ఉన్నాయి. జిల్లాలో మారుమూల ఉన్న గ్రామీణ ప్రాంతముల అంతర్గత రహదారులు కలుపుతూ 24 రోడ్లు మరియు 18 బ్రిడ్జిలు నిర్మాణ పనులకు 195 కోట్లు మంజూరు కాగా 15 పనులు పూర్తి కాగా 37 పనులు పురోగతిలో ఉన్నాయి.

భద్రాద్రి జిల్లాను అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నడిపేందుకు,పటిష్టమైన రవాణా వ్యవస్థ రూపొందించేందుకు గాను కొత్తగూడెం నుండి జగ్గయ్యపేట మరియు భద్రాచలం నుండి కాలేశ్వరం వరకు జాతీయ రహదారులు నిర్మాణ పనులు మంజూరు దశలో ఉన్నాయి.

పాండురంగాపురం నుండి మల్కాన్ గిరి వరకు రైల్వే లైన్ నిర్మాణ పనులు మంజూరు అయినవి దీనిలో భాగంగా మొదటి దశలో పాండురంగాపురం నుండి సారపాక వరకు రైల్వే లైన్ పనులను పూర్తి చేయాలని కోరడం జరిగింది. కొత్తగూడెంలో విమానాశ్రయ నిర్మాణానికి ఆమోదం కొరకు ముమ్మర ప్రయత్నాలు జరుగుతున్నది. ప్రజలకు నాణ్యమైన మరియు నిరంతర విద్యుత్ అందించడమే లక్ష్యంగా జిల్లాలో 38.5 కోట్ల నిధులతో 33/11 కె. వి 13 విద్యుత్ ఉప కేంద్రాలు మరియు , 3.67 కోట్ల రూపాయలతో కొత్తగా ఐదు 33 కెవి విద్యుత్ ఉప కేంద్రాల నిర్మాణ పనులు పూర్తి చేసుకొని వినియోగంలోనికి తీసుకురావడం జరిగింది. 21.5 కోట్ల రూపాయలతో 33 కెవి 20 ఇంటర్ లింక్ లైన్లో పనులు చేపట్టగా అందులో నాలుగు లైన్లో పనులు పూర్తి అయి యోగంలోనికి రావడం జరిగింది మిగిలిన లైన్ల పనులు పురోగతిలో ఉన్నాయి.

ఎర్త్ సైన్స్ యూనివర్సిటీకి ఆమోదం : జిల్లా ఖ్యాతి ప్రపంచ వ్యాప్తంగా మారుమోగేలా దేశంలోనే మొట్టమొదటి ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ స్థాపనకు ఆమోదం లభించి నిర్మాణానికి అడుగులు పడుతున్నాయి. భూ భారతి చట్టం 2025: రైతులకు మేలు జరిగే విధంగా, ఉన్న ఇబ్బందులు పరిష్కారం చేసేలా భూ భారతి చట్టం అమలులోకి తీసుకురావడం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండలాల్లో అవగాహనా కల్పి, ఒక్క మండలంలో పైలట్ నిర్వహించి, రేపటి నుండి 20 జూన్ వరకు అన్ని మండలాల్లో గ్రామం వారీగా రెవిన్యూ సదస్సులు ఏర్పాటు చేయడం జరగుతుంది. మారుమూల గ్రామాలు, నిరుపేదలు నివసిస్తున్న ఈ జిల్లా లో శాంతిభద్రతల పరిరక్షణలో, నేరాలు నిరోధించడంలో, రహదారుల ప్రమాదాల నివారణలో, మత్తు పదార్థాల మరియు సైబర్ నేరాల నియంత్రణ కొరకు కృషి చేస్తున్న పోలీస్ యంత్రాంగానికి నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

## నేటి నుండి రెవెన్యూ సదస్సులు ప్రారంభం



**మహాముత్తారం జూన్ 2 నవభూమి:** మహాముత్తారం మండలంలో తేదీ 3-6-2025 నుండి 17-6-2025 వరకు భూ సమస్యలపై రెవెన్యూ సదస్సులు జరుగుతాయని మండల తహసిల్దార్ దండు శ్రీనివాస్ తెలిపారు. మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని కోరారు.

## బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ

**మహాముత్తారం జూన్ 2 నవభూమి:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మహాముత్తారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తెలంగాణ పోరాటాన్ని స్మరించుకొని జై తెలంగాణ అని నినదించారు. తెలంగాణ ఉద్యమంలో అమరులైన పోరాట యోదులకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ సోమ శాంత కుమార్, మండల రైతు కమిటీ అధ్యక్షుడు మార్క రాము గౌడ్, మాజీ ఎంపీటీసీ సభ్యులు శ్రీపతి సురేష్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ అనిల్ రెడ్డి, మండల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## తెలంగాణ ఉద్యమకారుల సంఘం ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ

**మహాముత్తారం జూన్ 2 నవభూమి:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల సంఘం మండల ప్రధాన కార్యదర్శి లింగమల్ల సడవలి రావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జై తెలంగాణ అని నినదించారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో అలుపెరుగని పోరాటం చేసి స్వరాష్ట్రాన్ని సాధించినట్లుగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు బానోత్ రాజు నాయక్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



## నూతన ఎస్పీఎం బాధ్యతల స్వీకరణ

**మహాముత్తారం జూన్ 2 నవభూమి:** మహాముత్తారం మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటుచేసిన ఉప తపాలా కార్యాలయంలో సబ్ పోస్ట్ మాస్టర్ గా బుర్రి శ్రీనివాస్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ..స్వంత గ్రామంలో విధులు నిర్వహిస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. సబ్ పోస్ట్ ఆఫీస్ పరిధిలోని ప్రతి ఇంటికీ పోస్టాఫీసు పథకాలను చేరవేసేలా కృషిచేస్తానని తెలిపారు. సేవింగ్స్ బ్యాంక్, రికవరింగ్ డిపాజిట్,సుకన్య,ఆర్ పి ఎల్ ఐ వంటి మొదలగు పథకాలను ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యస్ పి యం రమేష్ , మెయిల్ ఓవర్సీస్ సత్యం, శంకర్, సీనియర్ బిపియం చెరుకు సురేష్ రెడ్డి మరియు పోస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

